తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
18 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

# మహాయజ్ఞంలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

## ఇందిరమ్మ ఇళ్ల పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ, ఆగస్టు 17 (జనంసాక్షి):** వేములవాడ పట్టణంలోని బాలానగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల కడప పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఈ పూజలో పాల్గొని, లబ్ధిదారులకు చీర సారెను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల స్వంత ఇంటి కలను నెరవేర్చే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక మహాయజ్ఞంలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసపోయారని, కానీ నేడు ప్రతి అర్హుడికీ నిజంగా ఒక స్థిర నివాసం కలిగేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వ్యాఖ్యానించారు.ప్రస్తుతం వేములవాడ నియోజకవర్గం వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని, పట్టణం నుంచి గ్రామాల దాకా పండుగ వాతావరణం నెలకొన్నదని తెలిపారు. ఇప్పటికే చాలా లబ్ధిదారుల ఇళ్లకు బేస్మెంట్ పనులు పూర్తవగా, కొందరి ఇళ్లు స్లాబ్ దశలో ఉన్నాయని, వారి ఖాతాల్లో నిధులు నేరుగా జమ అవుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ పట్టాల పంపిణీ సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం, నియోజకవర్గం అంతటా ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి చీరె సారె అందజేస్తున్నట్టు చెప్పారు. లబ్ధిదారుల కళ్లలో కనిపిస్తున్న ఆనందాన్ని చూశాక, ఎంత ధనం పెట్టినా ఆ సంతోషాన్ని కొనలేమని పేర్కొన్నారు. ఒకనాడు గుడిసెల్లో, రేకుల షెడ్లలో నివసించిన ప్రజలు నేడు తమకు ఇల్లు మంజూరైనందుకు గర్వంగా భావిస్తున్నారని చెప్పారు. నాడు ఇందిరమ్మ ఇంటి రూపంలో ప్రజలకు ఆశను అందించిన విధంగా నేడు మళ్లీ అదే స్థాయిలో ఆదరణ లభిస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ముఖ్య లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతోంది. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ, తెలంగాణను దేశానికి ఒక రోల్ మోడల్‌గా నిలిపిందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు.



# యూరియా కొరతపై రాజకీయం సరికాదు

✧ అడిగిన వెంటనే యూరియా సరఫరా చేయిస్తున్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు

✧ బర్త్ డే గిఫ్ట్ లో సింగిల్ విండో చైర్మన్ ఉండడాన్ని ఖండించిన పాలకవర్గ సభ్యులు

**వేములవాడ, ఆగస్టు 17 (జనంసాక్షి):** వేములవాడ ప్రాథమిక సహకార సంఘం పరిధిలో యూరియా కొరతా ఉందని చెప్పగానే స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి యూరియా సరఫరా చేయిస్తున్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వేములవాడ ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ ప్రాథమిక సహకార సంఘం సమీపంలో వారు మాట్లాడుతూ శుక్రవారం రాత్రి శాత్రాజ్ పల్లి లో ఓ రైతు జన్మదిన వేడుకల్లో యూరియా సంచిని గిఫ్ట్ గా ఇవ్వటం ప్రభుత్వాన్ని బధనం చేయడమే అన్నారు. బర్త్ డే వేడుకల్లో సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి పాల్గొనడం పట్ల వారు తీవ్రంగా ఖండించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు యూరియా సరఫరా చేయడంలో ముందుండి సహకరించాలి కానీ ఇలా జన్మదిన వేడుకల్లో యూరియా కొరత ఉన్నట్లు, గిఫ్ట్ గా యూరియా బస్తా ఇవ్వటం, అందులో చైర్మన్ పాల్గొనడం సరికాదన్నారు. రైతులకు అందుబాటులో ఉండి యూరియా ను సరఫరా చేయాల్సిన బాధ్యత చైర్మన్ పై ఉందన్నారు. వేములవాడ పరిధిలోని చెక్కపల్లి, వట్టెంల గోదాముల్లో ఇప్పటికే యూరియా బస్తాలను సరఫరా చేశామని వారు గుర్తు చేశారు. ఇంకా రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహాయంతో రైతులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ తూమ్ లక్ష్మీ కాంతారావు, డైరెక్టర్లు తోటరాజు, గూగుల్ బాలవ్వ, కొండ వెంకటేశం, దొబ్బల మల్లేశం, దొంతగోని రాజయ్య, తదితరులు ఉన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

## వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్



**వేములవాడ, ఆగస్టు 17 (జనంసాక్షి):** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని డి.జే యజమనులతో సమావేశం నిర్వహించారు. డి.జే యజమానులు పోలీస్ వారి సూచనలు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహించినట్లు అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన ,యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ,శోభయత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని,అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన చిన్న పిల్లలు,విద్యార్థుల చదువుకు,వృద్ధులు ఆరోగ్యనికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో డి.జే నిర్వహకులపై డయల్100 కాల్స్ వస్తున్నాయని అన్నారు. వేములవాడ పట్టణ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో డి.జే లకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిజె సౌండ్స్ యజమానులు తదితరులు ఉన్నారు..

# మనసు కదిలించింది..

# నాన్న, అన్న లేని లోటు తీర్చమని కోరింది..

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..



**గంభీరావుపేట ఆగస్టు 17 (జనంసాక్షి):** ఆడబిడ్డ ఆహ్వానం మనసు కదిలించిందని, నాన్న, అన్న లేని లోటు తీర్చమన్న నా చెల్లి నమ్మకాన్ని నిలబెట్టానని, ఇది నాకు ప్రత్యేకమైన ఆహ్వానమే కాకుండా మరిచిపోని అనుభూతి అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ భావోద్వేగమైన వ్యాఖ్యలు చేశారు. జిల్లాలోని గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ధ్యాన బోయిన నవత తన వివాహానికి కేటీఆర్ ను ఆహ్వానించింది. తన తండ్రి నర్సింలు జీవితకాలం బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేసి, కరోనా విపత్తు సమయంలో మరణించారని, అనాది కాలంలోనే ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తన అన్న నరేష్ రోడ్డు ప్రమాదంలో మరణించారని, చనిపోయిన నరేష్ అవయవాలు జీవన్ దాన్ కు దానం చేశామని తెలుపుతూ, ఇప్పుడు తనకంటూ ఎవరూ లేరని, ఈనెల 17న జరగబోయే వివాహానికి హాజరై తనను ఆశీర్వదిస్తే తన నాన్న, అన్నలు వచ్చినంత ధైర్యం ఉంటుందని వాట్సాప్ మెసేజ్ ద్వారా ఆహ్వానించింది. ఆదివారం కేటీఆర్ నవత వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చెల్లెలు నవిత ఆనందంలో భాగస్వామి కావడం, ఆమెకు అండగా నిలవడం అన్నగా, ఆత్మీయుడిగా నా బాధ్యత అని భావించానని కేటీఆర్ అన్నారు. నిఖార్సయిన తెలంగాణ బిడ్డలే బీఆర్ఎస్ పార్టీకి బలం, బలగమని స్పష్టం చేశారు. ప్రజలతో ఉన్న అనుబంధం రాజకీయాలకు మించినదని ఇలాంటి సందర్భాలు నాకు ఎప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటాయన్నారు. చెల్లెలు నవిత-సంజయ్ దంపతుల కొత్త జీవిత ప్రయాణం సంతోషం, ప్రేమ, ఆశీర్వాదాలతో నిండిపోవాలని హృదయ పూర్వకంగా కోరుకుంటున్నారన్నారు. నవత దంపతులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీను బాబు



**ముత్తారం ఆగస్టు 17(జనంసాక్షి)**ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ బామ్మర్ది ఎనిమిళ్ళ సాగర్-కరుణశ్రీ కుమారుడు ఫణి-హరిప్రియ వివాహ వేడుకలు ఆదివారం రోజున హైదరాబాద్ లోని నిజాంపేట్ సప్తగిరి గార్డెన్స్ నిర్వహించగా కార్యక్రమానికి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్ధిళ్ళ శ్రీను బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుద్ధిళ్ళ అభిమానులు,కార్యకర్తలు నాయకులుపాల్గొన్నారు.

## పెద్ద చెరువు మత్తడిలో జాలువారుతుంది



**ముస్తాబాద్ ఆగస్టు 17 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రం లోని ముస్తాబాద్ పట్టణంలో పెద్ద చెరువు నిండుకుండల్లాగా ఉందీ రాత్రి వరకు మత్తడి దుంకే అవకాశం ఉంది, చెరువు పూర్తిగా నిండింది మత్తడి చివరి వరకు నీరు ఏర్పడ్డది, మత్తడి నుండి జాలువరుతుంది, లీకేజీ వాటర్ వృధాగా పోతున్నాయి, తుమ్ముల నుండి కూడా నీరు పోతున్నాయి, నీటిపారుదల శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదు, వరుసగా మూడు రోజులు సెలవులు కావడంతో అటువైపు పోవడం లేదు, కట్ట పై నుండి వాహనాలు, ఎలాంటి సేఫ్టీ లేకుండా సామాన్య ప్రజలు వెళుతున్నారు, అధికారులు మాత్రం తగు జాగ్రత్తలు తీసుకోవడం లేదని ప్రజలు అంటున్నారు,

## టియుడబ్ల్యూజే (ఐజెయు )2 నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**గంభీరావుపేట ఆగస్టు 17( జనం సాక్షి):**టీయూడబ్ల్యూజే (ఐజేయు)2 గంభీరావుపేట నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షుడిగా బొంగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చేపూరి సంతోష్ చారి, కోశాధికారిగా నారోజు నరేష్ చారి, సంయుక్త కార్యదర్శిలుగా పల్లె శ్రీనివాస్ బ్రహ్మచారి అర్జున్ రెడ్డి, సలహాదారులుగా సిరిపురం అంజయ్య పెరియర్ రామస్వామి ఏడబోయిన శంకర్ రమేష్ గణేష్, కార్యవర్గ సభ్యులుగా ఎడబోయిన నారాయణ షేక్ షబ్బీర్ మిట్టపల్లి బాలరాజు భరత్ తోక దేవదాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెద్దవేని వెంకట్ యాదవ్, జాతీయ మాలల ఐక్యవేదిక సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మార్క్ పేడ్ చైర్మన్‌లో లోక బాపురెడ్డి

**కథలాపూర్, ఆగస్టు 17 (జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామానికి చెందిన పుంద్రా సులోచన - రాజేశ్వర్ రెడ్డి కుమారుడు రాకేష్ రెడ్డి వివాహం శ్రీలత రెడ్డితో మేడిపల్లి మండల కేంద్రంలో పిఎన్ఆర్ గార్డెన్లో జరుగుతున్న వివాహ వేడుకల్లో పాల్గొని మరియు తక్కలపల్లి గ్రామానికి చెందిన మెలిగే సుజాత -దేవదాస్ కూతురు సుశాంతిక వివాహం మధుకర్ తో సంగేమ్ లోని లక్కీ గార్డెన్ లో జరుగుతున్న వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మార్కుపేడ్ మాజీ చైర్మన్ లోకబాపురెడ్డి. ఈ కార్యక్రమంలో వారితో కథలాపూర్ మండలం మాజీ జెడ్పిటిసి నాగం భూమయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మాజీ కల్లెడ శంకర్ బద్దం మహేందర్ రెడ్డి లోక శశిధర్ రెడ్డి కడింగం శేఖర్ రెడ్డి మేడిపల్లి రాజారెడ్డి మండల యూత్ అధ్యక్షుడు నల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ 26 కోట్ల 07 లక్షల నికర లాభాన్ని నమోదు

### గాయత్రి బ్యాంకు సీఈఓ వనమాల శ్రీనివాస్ వెల్లడి




**జగిత్యాల బ్యూరో, ఆగస్టు 17,(జనం సాక్షి)**జగిత్యాల జిల్లాలోని గాయత్రి బ్యాంకు రూ.3428.46 కోట్ల వ్యాపారంతో 66 శాఖలతో అభివృద్ధి పథంలో గాయత్రి బ్యాంకు ఉందని బ్యాంకు ఉపాధ్యక్షులు శ్రీ సోమిశెట్టి రవికుమార్ అన్నారు.గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యొక్క సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు స్థాపించిన 25 సంవత్సరాల కాలంలో, 7 లక్షల 88 వేల మంది వినియోగదారులను కలిగి 3428.46 కోట్ల వ్యాపారాన్ని కలిగి మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకుగా అవతరించిందని,ఇట్టి అభివృద్ధికి కారణమైన బ్యాంకు ఖాతాదారులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.మరియు 201 బ్యాంకింగ్ కరెస్పాండెంట్స్ను నియమించి వినియోగదారుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకొని వచ్చామని తెలిపారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ 26 రూ కోట్ల 07 లక్షల నికర లాభాన్ని నమోదు చేసుకొని స్టాటుటరీ ఆడిటర్లచే ఏ క్లాస్ బ్యాంక్గా వర్గీకరించబడ్డామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరాంతానికి 4200 కోట్ల వ్యాపార లక్ష్యాన్ని,1 లక్ష నూతన ఖాతాధారులను సేకరించే సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు.అంతే కాకుండా త్వరలో నూతనంగా 15 బ్రాంచీలు ప్రారంభించుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తద్వారా మొత్తం 81 బ్రాంచీల నెట్వర్క్కి గాయత్రి బ్యాంకు చేరుకోబోతుందని తెలియజేశారు.అదే విధంగా మరిన్ని నూతన బ్యాంకింగ్ సేవలు అనగా డైరెక్ట్ ఆర్టిజిఎస్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి సేవలను అందుబాటులోకి తేనున్నామని తెలియజేశారు.అనంతరం బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ వనమాల శ్రీనివాస్ 31-03-2025 నాటికి ఆడిటెడ్ జమ,ఖర్చు, ఆస్థి,అప్పుల, లాభనష్టముల నివేదికలను సమర్పించారు.గడిచిన 25 సంవత్సరాల కాలంలో తమదైన శైలిలో వినియోగదారులకు అనుకూలమైన వేళలలో పారదర్శకమైన సత్వర సేవలందిస్తూ 31-03-2025 తేదీ నాటికి బ్యాంకు డిపాజిట్లలో 21.30% వృద్ధి సాధించి 1790 కోట్ల 37 లక్షల డిపాజిట్లను కలిగి ఉందని అలాగే ఋణాలలో 28.79% వృద్ధితో 1353 కోట్ల 32 లక్షల ఋణ నిలువ, 474 కోట్ల పెట్టుబడులను కలిగి, 26 కోట్ల 07 లక్షల నికర లాభాన్ని ఆర్జించి 146 కోట్ల నెట్వర్క్ కలిగి ఉన్నామని తెలియజేశారు.బ్యాంకు ఖాతాదారుల సేవే లక్ష్యంగాఏ ఈపిఎస్, యూపిఐ మొబైల్ బ్యాంకింగ్, టోల్-ఫ్రీ బ్యాంకింగ్, వంటిసేవలను అందిస్తున్నామని తెలియజేశారు. ఇప్పటివరకు 201 బ్యాంకింగ్ కరెస్పాండెంట్ (బి.సి)లను నియమి ంచామని, త్వరలో మరిన్ని గ్రామాలకు బి.సి సేవలను విస్తరింప జేస్తామని తెలియజేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 108 ఆన్సైట్ ఏటిఎంల ద్వారా రూ 1287.71 కోట్ల ఏటిఎం లావాదేవీ లను, 445.36 లక్షల సంఖ్యలో యు.పి.ఐ లావాదేవీలను నమోదు చేశామని తెలియజేశారు.తమ వంతు సామాజిక బాధ్యతగా బ్యాంకు యందు సేవింగ్ ఖాతాపై ఒక లక్ష రూపాయల ప్రమాద భీమా సౌకర్యాన్ని అందించడం జరుగుతుందని ఇట్టి స్కీమ్ ద్వారా ఇప్పటి వరకు ప్రమాదవశాత్తు మరణించిన 566 మంది ఖాతాదారుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల చొప్పున అందించి వారి కుటుంబాలకు ఆసరాగా నిలవడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి నిర్బయ సేవింగ్ ఖాతాదారులైన కొలపాక దినేష్, నాగుల భరత్ యొక్క కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున ప్రమాద భీమా చెక్కులను అందించారు.బ్యాంకు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు బ్యాంకు అభివృది పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో బ్యాంకు ఉపాధ్యక్షులు ఎస్.రవి కుమార్, డైరెక్టరైన బి.మల్లేశం, జె.ప్రసాద్, ఆర్. సాంబమూర్తి, వాసాల శ్రీనివాస్, జె.రాజమురళి, ఆర్. సతీష్, బి. కరుణ శ్రీ, బి. పద్మజ, బి. విజయ్, గెల్లి దయాకర్, పాల్గొన్నారు .ఎస్. సూర్య ప్రకాష్,ఎస్. సూర్య ప్రకాష్, ఇతర సభ్యులు, ఖాతాదారులు, సహకార అధికారులు, బ్యాంకు సిబ్బంది సభ్యులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## మనసు కదిలించింది.. నాన్న, అన్న లేనిలోటు తీర్చమని కోరింది



**గంభీరావుపేట ఆగస్టు17 (జనం సాక్షి):** ఆడబిడ్డ ఆహ్వానం మనసు కదిలించిందని, నాన్న, అన్న లేని లోటు తీర్చమన్న నా చెల్లి నమ్మకాన్ని నిలబెట్టానని, ఇది నాకు ప్రత్యేకమైన ఆహ్వానమే కాకుండా మరిచిపోని అనుభూతి అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ భావోద్వేగమైన వ్యాఖ్యలు చేశారు. జిల్లాలోని గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ధ్యాన బోయిన నవత తన వివాహానికి కేటీఆర్ ను ఆహ్వానించింది. తన తండ్రి నర్సింలు జీవితకాలం బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేసి, కరోనా విపత్తు సమయంలో మరణించారని, అనాది కాలంలోనే ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తన అన్న నరేష్ రోడ్డు ప్రమాదంలో మరణించారని, చనిపోయిన నరేష్ అవయవాలు జీవన్ దాన్ కు దానం చేశామని తెలుపుతూ, ఇప్పుడు తనకంటూ ఎవరూ లేరని, ఈనెల 17న జరగబోయే వివాహానికి హాజరై తనను ఆశీర్వదిస్తే తన నాన్న, అన్నలు వచ్చినంత ధైర్యం ఉంటుందని వాట్సాప్ మెసేజ్ ద్వారా ఆహ్వానించింది. ఆదివారం కేటీఆర్ నవత వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చెల్లెలు నవిత ఆనందంలో భాగస్వామి కావడం, ఆమెకు అండగా నిలవడం అన్నగా, ఆత్మీయుడిగా నా బాధ్యత అని భావించానని కేటీఆర్ అన్నారు. నిఖార్సైన తెలంగాణ బిడ్డలే బీఆర్ఎస్ పార్టీకి బలం, బలగమని స్పష్టం చేశారు. ప్రజలతో ఉన్న అనుబంధం రాజకీయాలకు మించినదని ఇలాంటి సందర్భాలు నాకు ఎప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటాయన్నారు. చెల్లెలు నవిత-సంజయ్ దంపతుల కొత్త జీవిత ప్రయాణం సంతోషం, ప్రేమ, ఆశీర్వాదాలతో నిండిపోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నారన్నారు. నవత దంపతులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న మండల అధ్యక్షుడు మారుతి

**కథలాపూర్, ఆగస్టు 17 (జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని ఆదివారం రోజు తుర్తి గ్రామ బీజేపీ కార్యకర్త అర్జున్ వాళ్ల అక్కయ్య వివాహం అంబరిపేటలో జరగగా వివాహా వేడుకల్లో కార్యకర్తలతో కలిసి మండల బిజెపి అధ్యక్షుడు మారుతి గౌడ్ పాల్గొన్నాడం జరిగింది.



## సుల్తానాబాద్ లో కార్గో సేవలు ప్రారంభం



**సుల్తానాబాద్,ఆగస్టు 17(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పరిసర ప్రాంత ప్రజలకు కార్గో సేవలు తక్కువ ధరలో అందరూ ఉన్నాయి.ఆదివారం సుల్తానాబాద్ లో వెంకటనారాయణ కార్గో మేనేజర్ ఆదేశాల మేరకు కార్గో సేవలు లాంఛనంగా ప్రారంభించారు.సుల్తానాబాద్ పరిసర ప్రాంత ప్రజలు ఇట్టి కార్గో సేవలు వినియోగించుకోవాలని రీజినల్ మార్కెటింగ్ఎగ్జిక్యూటివ్ రాజు కోరారు. ఇట్టి సేవలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర, కర్ణాటక రాష్టాలలో ఈ సేవలు ఉన్నాయన్నారు.మీ యొక్క వస్తువులను తక్కువ రేట్లతో, వేగంగా భద్రంగా పంపించుటకు కార్గో సర్వీస్ సిద్ధం గా ఉందని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజు, గోదావరిఖని డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మౌళి, ఏజెంట్ ఎం రంజిత్, జక్కుల మల్లేశం,బస్టేషన్ ఇంచార్జ్, ట్రాఫిక్ గైడ్ రమేష్, సాయి, లక్ష్మణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు, వివరాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మౌళి :9154298559,ఏజెంట్ రంజిత్: 8074500579.లను సంప్రదించాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని



సుల్తానాబాద్,ఆగస్టు 17(జనంసాక్షి) : సుల్తానాబాద్ జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల విద్యార్థిని ఎస్ సాత్విక 15 సంవత్సరాల విభాగంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి వెంకటేష్ తెలిపారు. శనివారం రామగుండం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి సోమవారం హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రధానో పాధ్యాయులు టి. దివాకర్, ఉపాధ్యా యిని,ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆవోప గోల్డ్ మెడల్ మెరిట్ అవార్డు అందుకున్న విశాల్




**ఎలిగేడు,ఆగస్టు 17(జనంసాక్షి) :** కరీంనగర్ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల ఆవోప గోల్డ్ మెడల్ అవార్డును ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన తాటి పెల్లి విశాల్ అందు కున్నాడు.ఆదివారం కరీంనగర్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలోఏర్పాటు చేసిన మెరిట్ అవార్డులో విశాల్ కు పాలీసెట్ లో ప్రతిభ కనబరిచినందుకు ఎస్ఆర్ఆర్ కాలేజ్ హెచ్, ఓ, డి అసిస్టెంట్ ప్రొఫెసర్ వంగల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్ర మంలో ఆవోప అధ్యక్షులు నలుమాచు సుదర్శనం ప్రధాన కార్యదర్శి వోల్లాల సత్యనారా యణ, కోశాధికారి కట్కూరు చంద్రశేఖర్,మెరిట్ అవార్డు కన్వీనర్ అక్కినపల్లి శివ జ్యోతినా గరాజు భరోసా, స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినేపల్లి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాం సాగర్ నుండి ఇందిరమ్మ కాలువకు నీటి విడుదల



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 17 (జనం సాక్షి) :**శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండ అయ్యింది. మహారా ష్టలోని గోదావరి నది ఎగువ భాగంలో ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో శ్రీరాం సాగర్ ప్రాజె క్టుకు వరద పోటెత్తింది. శనివారం లక్ష 80.5 క్యూసెక్కులు వచ్చిన వరద నీరు ఆదివారం లక్ష 51,806 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. ప్రాజెక్టులో టీఎంసీల నీటిమట్టానికి గాను 62.104 టీఎంసీల నీటిమట్టం ఉండటంతో నీటి విడుదలకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇదివరకే కాకతీయ కాల్వకు నాలుగు క్యూసెక్కుల నీటిని, అలీ సాగర్ లిఫ్ట్ కు 180 క్యూసెక్కుల, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు నీటిమట్టం పెరగడంతో ఇందిరమ్మ వరద కాలువకు కూడా నీటి విడుదల చేసినట్టు ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్రీనివాస్ రావు గుప్తా తెలిపారు. అదేవిదంగా శ్రీరాం సాగర్ ఆయకట్టు రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అయన సూచించారు.

## వ్యక్తిగత కక్షలపై రాజకీయాలు చేయవద్దు. హామీలపై దృష్టి సారించాలి

### మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి



**సుల్తానాబాద్,ఆగస్టు 17(జనంసాక్షి) :** రాజకీయాలలో వ్యక్తిగత కక్షలు దూషణలు విడనాడి ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం రాజకీయ నేతలు చిత్తశుద్ధితో పనిచేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గుజ్జుల రామకృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నేటి రాజకీయాలు వ్యక్తిగత దూషణలతో రాజకీయ విలువల్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వా మ్యంలో ఎన్నికైన నాయకుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం కృషి చేయాలి తప్ప రాజకీయ విలువల్ని, ప్రజా సమస్యల్ని భ్రష్టు పట్టించడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గుజ్జుల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయినా సరే రాజకీయ విలువల్ని పాటించాలని అప్పుడే సమాజంలో రాజకీయ నాయకునికి గుర్తింపు లభిస్తోందని గుజ్జుల రామకృష్ణారెడ్డి స్పష్టంచేశారు. విలేకర్ల సమావేశంలో బిజెపి ధర్మపురి నియోజకవర్గ సీనియర్ నేత కన్నం అంజయ్య, నారాయణస్వామి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చాత్రాజ్ రమేష్, సామాజికవేత్త సీనియర్ బిజెపి నేత మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, నాగుల మల్యాల తిరుపతి తోపాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉమ్మడి కోటగిరి మండలం ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించిన పోచారం భాస్కర్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 17 (జనం సాక్షి) :**నిజామాబాద్ జిల్లా కోటగిరి, పోతంగల్ ఉమ్మడి మండలాల ప్రెస్ సోదరుల ఆహ్వానం మేరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కోటగిరి బస్టాండ్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ప్రెస్ క్లబ్ సోదరులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, పాత్రికేయ సోదరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నెలకొరిగిన మొక్కజొన్న పంట



**నిజాంసాగర్ ఆగస్టు 17 (జనంసాక్షి)** గత కొన్ని రోజులుగా నిజాంసాగర్ మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు భారీగా పంట నష్టం వాటిల్లింది. మండలంలోని మల్లూరు గ్రామ శివారులో మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగిందని రైతులు తెలిపారు. మల్లూరు శివారులో సుమారుగా 10 ఎకరాల మొక్కజొన్న పంట నేలకొరిగిందని తెలిపారు. ఆరు కాలం శ్రమించి కాపా డుకు న్న పంట ఇలా వర్షాలతో నేలకొరిగిందని రైతులు వాపోయారు. ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం అందేలా చూడాలని రైతులు కోరారు.

## ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవం

**మంథని (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. అధ్యక్షులు గా కొండి అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా దబ్బెట సంతోష్ , కోశాధికారిగా జంగిలి పోషాలు, ఉపాధ్యక్షులు గా బర్ల సది ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, కుటుంబ భరోసా ఇంచార్జి సుబ్రమణ్యం, మండల మాజీ అధ్యక్షులు వడ్లకొండ తిరుపతి, సందవేణి నాగరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, పోల్దసారి రమేష్, సభ్యులు వడ్లకొండ సంపత్ ,కుమార్, నాగరాజు, సతీష్, చింటూ, నారి, అనిల్, కుమార్,సుధాకర్, శేషి,గణేష్, చందు , తదితరులు పాల్గొన్నారు.



## నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీ వరద నీటి విడుదల చేసే అవకాశం



**నిజంసాగర్ ఆగస్టు 17 (జనం సాక్షి)** నిజాంసాగర్ ప్రాజెక్టు కు భారీ వరద చేరడంతో ఏ క్షణమైనా గేట్ల ద్వారా మం జీలలోకి నీటి విడుదల చేస్తామని ప్రాజెక్టు అధికారులు ఏఈ ఈ సులేమాన్ తెలిపారు ఎగువన సింగూరు ప్రాజెక్టు పూర్తిగా నిండి కొన్ని గేట్ల ద్వారా నీటి విడుదలను చేశారు. కారణంగా నిజాంసాగర్ నిండుకుండలా మారింది ప్రాజెక్టులోకి ఆదివారం సాయంత్రం 50000 క్యూసెక్కుల వరద నీరు వరకు వచ్చి చేరుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రాజె క్టులో 12.353. టీఎంసీల నీరు నిల్వ ఉందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 17. 802 టీఎంసీలు కాగా ప్రస్తుతం12.353. టీఎంసీలో నీరు నిలువ ఉందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. మంజీరా పరివా హక ప్రాంతాలలో గల ప్రజలు రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ను పర్వాహక ప్రాం తాలకు తీసుకెళ్లవద్దని సూచించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 17 (జనంసాక్షి) :**వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన అరుహ్లైన వారిని సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ముకరంపురలోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో అన్నీ కలిపి అయిదు లక్షల ముప్పై వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో సహాయం అందుతుందని ఇందిరమ్మ రాజ్యం అంటే ఈ విధంగా ఉంటుందని అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కరీంనగర్ నియోజక వర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. చెక్కులు పొందిన వారిలో మిర్జా ఉర్బాన, గాలిపల్లి అనూష, మంతెన విజయ, పథకాల శోభారాణి, మూల పుత్రమ్మ, రేష్మా తబసుమ్, బిషాన్ సింగ్ సర్దార్, మాచర్ల రాము, నందికొండ మణిదీప్, కాసర్ల అంజయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ నాయక్, మూల రవీందర్ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, షబానా మహమ్మద్, నదీమ్, మాసుం ఖాన్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కేశవపట్నం విద్యార్థులు





**శంకరపట్నం ఆగస్టు 17 (జనంసాక్షి):** శంకరపట్న మండల కేంద్రంలోని కేశవపట్నం ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు సానియా, ఆది దుర్గ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 16న కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 18, 19వ తేదీలలో రంగారెడ్డి జిల్లా గురుకుల విద్యాపీట్ హైస్కూల్ ఇబ్రహీంపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక అవ్వడంపట్ల పాటశాల ప్రదానోపాధ్యాయుడు సుభాష్, పిడి భక్తు రాజకుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అనిత, గ్రామస్తులు తణుకు ఓంకారం, గాజుల శ్రీనివాస్, క్రీడాకారుడు సంపత్, ఉపాధ్యాయు బృందం గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షున్ని ఆశీర్వదిం చిన శ్రీను బాబు



**మంథని, (జనంసాక్షి) :** శంషాబాద్‌లోని జిఎంఆర్ అరేనాలో ఆదివారం తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి , దివ్యా రెడ్డి వివాహ వేడుకలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, సుఖసంతోషాలతో నిండిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నిజాంసాగర్ ఆగస్టు 17 (జనంసాక్షి)** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల స్పెషల్ ఆఫీసర్ ప్రమీల అన్నారు. ఆదివారం నాడు మండలంలోని బంజేపల్లి, అచ్చంపేట గ్రామాలను ఎంపీడీవో గంగాధర్ తో కలిసి సందర్శించారు. నిజాంసాగర్ అచ్చంపేట మధ్యలో గల లో లెవెల్ వంతెనను సందర్శించారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా జాగ్రత్త పడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో శితిలావస్తులు ఉన్న ఇళ్లలో నివసించరాదని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులకు డబ్బులు సకాలంలో అందేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఆకునూరు విద్యార్థులు



**సైదాపూర్ ఆగస్టు 17( జనం సాక్షి)** మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు బొడిగె లహరి మండల ప్రగతి పెద్ది సాత్వికలు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 15న కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 18 నుండి 19 తేదీలలో రంగారెడ్డి జిల్లా గురుకుల విద్యాపీట్ హైస్కూల్ ఇబ్రహీంపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక పట్ల ప్రధానోపా ధ్యాయులు రామస్వామి వాలీబాల్ క్రీడాకారుడు హన్మండ్ల భాస్కర్ పిడి నిర్మల ఉపాధ్యాయులు సుధాకర్ సమ్మయ్య హరియా చిరంజీవి రవీందర్ రెడ్డి అనిత సుజాత లు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావాలని విద్యార్థులకు సూచించారు.

## ముస్త్యాల గ్రామంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆదివారం కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల కన్వీనర్ పెరమళ్ళ మహేశ్వరరావు, తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు,నడిపెల్లి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి, సుధామల మొగిలి, సుందిల్ల సురేష్, సుంకరి పోతరాజు, సుందిల్ల రామ్, గోసిక సురేష్, మచ్చ రవీందర్ పాల్గొన్నారు.



# గౌడుల ఐక్యతే మహాబలం

- రాజకీయంతో పాటు అన్ని రంగాల్లో ఎదగాలి
- వెనుకబడిన వారికి చేయూతనివ్వండి
- మన వృత్తిని కాపాడుకోవడమే ఏకైక లక్ష్యం
- గౌడ జాతి తో నిండుగా జిల్లా గౌడ యువ సంఘం సభ

**ఆర్మూర్, ఆగస్టు 17 ( జనంసాక్షి):** గౌడుల ఐక్యతే మహాబలమని,రాజకీయంతో పాటు అన్ని రంగాల్లో ఎదిగి విజయం సాధించాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు దేగాం యాదగౌడ్, ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్,గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆర్మూర్ పట్టణం పెర్కిట్ లోని తిరుమల గార్డెన్ లో ఆదివారం జిల్లా గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతిని ముందస్తుగా ఉత్సవంలా జరిపారు.సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా వారితో పాటు ఆర్మూర్ డివిజన్ గౌడ సంఘం అధ్యక్షుడు కోటగిరి రామా గౌడ్,ఎనుగంటి అజయ్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్,ఎక్సైజ్ కాంట్రాక్టర్ లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న వారసులుగా ప్రతి సంవత్సరం కన్నుల పండుగగా జయంతిని జరపాలని చెప్పారు. డాక్టర్ వృత్తిలో ఉన్న గౌడులు తమ వంతుగా హాస్పిటల్లో చేరినట్లయితే ప్రత్యేక రాయితీని కల్పిస్తామని చెప్పారు. సుమారు వెయ్యికి పైగా గౌడులను ఐక్యం చేసి ముందుకు సాగి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా గౌడ యువసేన కమిటీ,మండల కమిటీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సీనియర్ నాయకులు పెర్కిట్ దశ గౌడ్, శ్రీ చక్ర విద్యాసంస్థల అధినేత డాక్టర్ హర్షవర్ధన్ గౌడ్, సుఖీభవ హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ లింగా గౌడ్, మోతె రామ గౌడ్, రిటైర్డ్ ఎస్సై రాజేశ్వర్ గౌడ్, గౌడ సీనియర్ నాయకులు అంజాగౌడ్, మాజీ సర్పంచులు సాయినాథ్ గౌడ్, అనిల్ గౌడ్, ఎక్సైజ్ కాంట్రాక్టర్,ఉల్లి శ్రీ నివాస్ గౌడ్, గోప అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు స్వరూప ఇంద్ర గౌడ్, జిల్లా గౌడ యువసేన కార్యవర్గం నవీన్ గౌడ్, సునీల్ గౌడ్,నరేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,అంగోలి నరేందర్ గౌడ్ చంద్రశేఖర్ గౌడ్,హరీష్ గౌడ్,దిలీప్ గౌడ్,చరణ్ గౌడ్, శ్రావణ్ గౌడ్,సతీష్ గౌడ్, మహేందర్ గౌడ్,అర్జున్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మనీష్ గౌడ్, విగ్నేశ్వర్ గౌడ్, బత్తుల శ్రీనివాస్ గౌడ్, క్రాంతి గౌడ్,వివిధ మండలాల అధ్యక్షులు,గౌడ యువత,గౌడ కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 17 (జనంసాక్షి) :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ సహ సంపర్క ప్రముక్ కుమ్మరి కుంట సుధాకర్ జి పిలుపునిచ్చారు. త్వరలో నిర్వహించబోయే శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని ఫంక్షన్ హాల్ తిమ్మాపూర్ ఖండ స్వయం సేవకుల సమ్మేళన సమావేశం నిర్వహించారు. తిమ్మాపూర్ ఖండ స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ సమావేశం లో చిగురుమామిడి, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాలకు చెందిన స్వయం సేవకులతో పాటుగా వివిధ క్షేత్రాలకు సంబందించిన వారు, వివిధ పార్టీ లలో ప్రాథినిత్యం వహించే హైందవ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమ్మేళనానికి ముఖ్య వక్త గా హాజరైన కుమ్మరి కుంట సుధాకర్ జి మాట్లాడుతూ... 1925 అక్టోబర్ 2 నాగ్ పూర్ లో ప్రారంభించబడిన సంఘం ఈ ఏడాది అక్టోబర్ తో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని పేర్కొన్నారు. కేవలం నలుగురు వ్యక్తులతో ఏర్పాటు చేయబడిన సంఘం నేడు లక్షలాది మంది స్వయం సేవకులతో విరాజిలుతున్నదని తెలిపారు. ఒకలక్ష్యం తో 100 ఏళ్లుగా కొనసాగుతున్న ఏకైక సంస్థ ఆర్ ఎస్ ఎస్ అని పేర్కొన్నారు. డా. కేశవరామ్ హెగ్డేవర్ లాంటి వ్యక్తులతో స్థాపించిన సంఘం ఈ రోజు భారత దేశంలో ఒక శక్తిగా అవతరించిందని అన్నారు. దేశానికి మనమేమిస్తున్నామనే బృహత్తర ఆలోచననే సంఘం సమాజానికి సూచిస్తున్నదని తెలిపారు. రాబోయే శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఖండ స్థాయిలోని ఉప మండలాల గ్రామాల్లో శాఖ కార్యక్రమాలను నిరంతరంగంగా నిర్వహించడం, ప్రతీ ఇంటికి వెల్లి సంఘం లక్ష్యాలను వివరించడం, దసరా ఉత్సవాలలో హైందవ సమాజాన్ని పాత్రులను చేయడం, పథ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించడం లాంటి లక్ష్యాలను విజయవంతం చేసే దిశగా ప్రతీ స్వయం సేవక్ కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశం లో ప్రాంత సామాజిక సమరత సహ కార్యదర్శి పుల్లూరి రామారావు , ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి, జిల్లా శారీరక్ ప్రముక్ కాముటం వినీత్, జిల్లా సేవా ప్రముక్ సంపత్ జి, నర్సింగ్ జి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**బోధన్, ఆగస్టు 17 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం పెంటా కలాన్ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల పదవీ కాలం పొడగించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ దొనకంటి రాజా రెడ్డి, డైరెక్టర్లు బుడిమే శివ కుమార్, సార్గం పోతరెడ్డి, బొల్లేపల్లి రాము, ఆవుల సుబ్బారెడ్డి, కొండపల్లి గంగాధర్, పెంటాకలాన్ మాజీ సర్పంచ్ తలేవ్రద కార్యదర్శి షేక్ బాబా, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా పండుగ జరుపుకోవాలిఎస్ఐ

**పెద్ద కొడప్గల్ ఆగస్టు 17 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని రైతువేదికలో ఆదివారం గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో, వివిధ మతాల పెద్దలతో ఎస్సై జీ. అరుణ్ కుమార్ యాదవ్ సమావేశం నిర్వహించారు. గణేష్ ఉత్సవాల సమయంలో మండపాల వద్ద, నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని సూచించారు. డీజే లకు అనుమతి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంగారాం, మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, నాయకులు, మత పెద్దలు, తదితరులు ఉన్నారు.



# మందకృష్ణ మాదిగ పర్యటన సభను విజయవంతం చేయాలి

## ఎమ్మార్పీఎస్ నాయకుడు మడిపల్లి దశరథం..



**ముత్తారం ఆగస్టు 17(జనంసాక్షి)**
ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మంథని పర్యటన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు మడిపల్లి దశరథం కోరారు.ఆదివారం రోజున ముత్తారం మండలం హరిపురం, అడవిశ్రీరాంపూర్,ఓడేడ్ గ్రామాలలో పెన్షన్ దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దశరథం మాట్లాడుతూ%ౌ% ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పారని విమర్శించారు.వికలాంగులకు 6000.వితంతువులకు వృద్ధులకు 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని రిజర్వేషన్లు నాలుగు శాతం రాజకీయంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఆత్మాభిమానాన్ని కించపరిచే విధంగా చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.వికలాంగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే ఈనెల 20న పెద్దపెల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో మందకృష్ణ మాదిగ పర్యటించి ఎస్ఎల్ బి గార్డెన్ లో పించన్ దారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా గ్రామాల్లోని వికలాంగులు వితంతువులు వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పైన పోరాటానికి మరో మారు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేయటంలో మొదటి అడుగులో వుందని మ్యానిఫెస్టోలో పెట్టినా హామి ఇంత వరకూ అమలు చేయక పోవడం చాలా హీనమైన చర్య అన్నారు.దివ్యంగులకు ఇచ్చిన మాట కూడా నిలపెట్టుకోలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వికలాంగులకు న్యాయం చేయాలన్నారు.వికలాంగులు వృద్ధులు వితంతువులకు అండగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు మన కోసం తమ విలువైన సమయాన్ని వెచ్చించి మరో మారు మన వెను వెంట ఉండటానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.అదేవిధంగా మంథని సభ తరువాత సెప్టెంబర్ మూడవ తేదీన హైదరాబాదులో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల దివ్యాంగుల అధ్యక్షుడు రామంచ ఓదెలు, దివ్యాంగుల నాయకులు యాగంటి రాజు, శ్రీనివాస్, రమేష్ తోపాటు దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (జనం సాక్షి)**
గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలని,అప్లికేషన్ నమోదు చేయుటకు వాడవలసిన లింక్ http://policeportal.tspolice.gov.in/index.htm.కామారెడ్డి పట్టణ ఇనస్పెక్టర్ నరహరి తెలిపారు.పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపం నకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని,ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని, ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని సి.ఐ తెలిపారు.గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ నందు అప్లై చేసుకోవాలి అని అన్నారు. అందుకొరకు http://policeportal.tspolice.gov.in అనే సైట్ నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని సూచించారు.వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసే వారికి కామారెడ్డి పట్టణ పోలీసు వారి విజ్ఞప్తి భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం. గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి. గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ శాఖ వారి అనుమతితోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి. మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే, ప్రతి మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలి. మండపంలో 24 గంటలు 4గురు వాలంటరీ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటరీలను నియమించాలి.గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలి, షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తతో,, డ్రమ్ముల్లో నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకోవాలి.మండపాల్లో మరియు శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేయరాదు. విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం. మండపాల వద్ద నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమలు నిర్వహించేటప్పుడు పోలీసు వారికి ముందుగానే తెలియపరచాలి. తద్వారా మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ చూసుకోవడం జరుగుతుంది.మండపాల్లో ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున నిర్దిష్ట సమయానికి విగ్రహాలను మండపానికి చేరుకునే విధంగా నిర్వాహకులు చూసుకోవాలి.మధ్యాహ్నం నుండే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించి నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యే విధంగా మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి.గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున మరియు నిమజ్జనం రోజున నిర్వాహకులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలిగించకుండా శోభాయాత్రను నిర్వహించుకోవాలి.గణేష్ శోభాయాత్ర సమయంలో ఇతరులపై రంగులు చల్లడం చేయకూడదు.శోభయాత్ర సమయంలో ఇతరులను కించపరిచే విధంగా స్లొగన్స్ చేయకూడదు. శోభయాత్ర సమయంలో టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధం. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి రుమర్స్, వదంతులు నమ్మకూడదు ఎలాంటి సందేహం ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలి. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చే పోలీస్ శాఖ గణేష్ మండపల వద్ద, శోభాయాత్రలో మహిళలకు, పిల్లలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు. గణేష్ శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలను సరైన కండిషన్లో ఉండాలి , అదే విధంగా డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనం సంబంధించిన పేపర్స్ ఉండాలి. గణేష్ మండపాలో పాయింట్ బుక్స్ ను ఏర్పాటు చేసుకోవాలి. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో పోలీస్ శాఖ వారు మండపాలను పర్యవేక్షిస్తారు వారికి సహకరించాలి. పోలీసు వారు సూచించిన పై నియమాలను మరియు నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరగడానికి పోలీసు వారికి సహకరించవలసిందిగా మనవి.




## మున్సిపల్ కార్మికుల సమస్యలపై

# నిరంతరం ఉద్యమాలు..!

## రాష్ట్ర కార్యదర్శి జనగామ రాజమల్లు

**మంథని, (జనంసాక్షి) :**
తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాలుగవ మహాసభలు మంథనిలో ఘనంగా నిర్వహించారు పాత పెట్రోల్ బంక్ నుండి ఫ్రెండ్స్ క్లబ్ వరకు ర్యాలీ, కోలాటాల ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర జిల్లా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జనగామ రాజమల్లు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల మహాసభలు మంథని పట్టణంలో ఒక పండుగలాగా కార్మికులు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు అనేక సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాడుతూ అనేక సమస్యలను పరిష్కరించుకున్నారని అన్నారు రాబోయే కాలంలో ఈ జిల్లాలో అన్ని మున్సిపాలిటీల కార్మికులు ఐక్యంగా నిలబడి తమ సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు ,యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్, వెంకటస్వామి, సిఐటియు నాయకులు బూడిద గణేష్ మున్సిపల్ యూనియన్ నాయకులు చింతల గోవింద్, వడ్లకొండ రాజయ్య, ప్రజాసంఘాల నాయకులు ఆర్ల సందీప్, గోరెంకల సురేష్, మంథని లింగయ్య, బావు రవి, యూనియన్ నాయకులు గడిపెల్లి మల్లేష్, చిప్పకుర్తి చందు, సింగారం గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



# స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యకర్తల సమావేశం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (జనంసాక్షి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు.రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఈ సందర్భంగా సమావేశం అనంతరం స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ రాష్ట్ర సహ సంయోజక్ అశోక్ జీ విలేకరులతో మాట్లాడుతూ, ప్రజలు తప్పనిసరిగా స్వదేశీ వస్తువులను మాత్రమే కొనుగోలు,అమ్మకాలు చేయాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసి ట్రంప్ టారిఫ్ లకు సమాధానమివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చైనా,అమెరికా,టర్కీ బయ్ కాట్ తమ నినాదంగా తీసుకొని దేశభక్తిని చాటాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ అనిశ్చితులు పెరుగుతున్న ఈ కాలంలో,వ్యాపార మార్గాలు, చెల్లింపు విధానాలు, కరెన్సీలు ఆయుధాలుగా మారుతున్నాయన్నారు. అమెరికా, పాశ్చాత్య దేశాలు రక్షణాత్మక విధానాలు అవలంబిస్తూ అధిక పన్నులు, అన్యాయ పూర్వక అడ్డంకులతో ప్రపంచ ఎగుమతులను అడ్డుకుంటున్నాయని తెలిపారు. మరోవైపు, చైనా వంటి దేశాలు అధిక ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించి అతి తక్కువ ధరలో, నాసిరకం వస్తువులను డంప్ చేస్తూ, మన తయారీ రంగాన్ని బలహీనపరుస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో స్వదేశీ ఆచరణ మన జాతీయ ప్రయోజనాలను కాపాడే ప్రధాన ఆయుధమన్నారు.అంతే కాకుండా విదేశీ వస్తువుల వినియోగాన్ని తగ్గించడం, ముఖ్యంగా చైనా, టర్కీ వంటి శత్రుత్వ దేశాల వస్తువులు, సేవలను బహిష్కరించడం, విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదువుకు బదులుగా భారత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, స్థానిక ఉత్పత్తులు, శిల్పులను ప్రోత్సహించడం వంటి చర్యలు అవసరమని గుర్తు చేశారు.ఇవి దేశ ఆర్థిక శక్తిని పెంచి, స్థానిక ఉపాధి, వికేంద్రీకృత అభివృద్ధిని ప్రోత్సహిస్తాయన్నారు.